క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని ఐనోల్ 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపట్టడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పటాన్‌చెరు రూరల్ ఏఈ మణికంఠ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ఇంద్రేశం, సాయికాలనీ, సిటిజన్ కాలనీ, చిన్నకంజర్ల, పెద్దకంజర్ల, ఐనోల్ గ్రామాలతో పాటు అమీన్‌పూర్ మండల పరిధిలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట్ పరిధిలోని 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆయా కాలనీలలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పటాన్‌చెరు రూరల్ ఏఈ మణికంఠ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని సూచించారు.

విద్యారంగ నిధులపై ప్రస్తావించాలి



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంగారెడ్డి అర్బన్: విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ విద్యాభివద్ధి కోసం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో అధిక నిధులు కేటాయించేవిధంగా ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవితేజగౌడ్, వాణి తదితరులు ఉన్నారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన

పటాన్‌చెరు టౌన్: తేనెటీగల పెంపకం, వాటి ఉపయోగాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యురాలు డాక్టర్ సునీత మాట్లాడుతూ తేనెటీగల జాతి అంతం జరిగితే మానవ మనుగడకు ప్రమాదమన్నారు. తక్కువ వ్యవధి, పెట్టుబడితో తేనెటీగల పెంపకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఉదయ్, డాక్టర్ స్నేహలత, కళాశాల ఆచార్యులు డాక్టర్ రాజిరెడ్డి, రాధిక, కృష్ణ, రవీందర్, హరిత, జానయ్య, స్వప్న, డాక్టర్ భగ్యు, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ అల్లంరెడ్డి, కార్యక్రమ నిర్వాహణకర్త వీరేందర్ పాల్గొన్నారు.

పెత్తందారులను శిక్షించాలి

సంగారెడ్డి టౌన్: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఆత్మనగర్, ఆత్మకూరు గ్రామాలకు చెందిన 100 గౌడ కుటుంబాలను విలేజ్ డెవలప్మెంట్ కమిటీ పేరుతో బహిష్కరించిన గ్రామానికి చెందిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధమైన వీడీసీలను వెంటనే రద్దు చేసి గౌడ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కూతురు అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు

పటాన్‌చెరు టౌన్: కూతురు అదృశ్యంపై తండ్రి ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మార్కెట్ రోడ్డుకు చెందిన షేక్ ముస్తఫా కూతురు నస్రిన్ బేగం(23) గత నెల 31వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో కూతురు అదృశ్యంపై తండ్రి షేక్ ముస్తఫా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సంగారెడ్డి రూరల్ ఎస్ఐగా వినయ్‌కుమార్

కంది(సంగారెడ్డి): సంగారెడ్డి రూరల్ ఎస్ఐగా వినయ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొండాపూర్ ఎస్ఐగా పనిచేసిన వినయ్ కుమార్ బదిలీపై రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై రాగా ప్రస్తుతం ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న రాజేష్ నాయక్ పటాన్‌చెరుకు బదిలీపై వెళ్లారు. కంది మండలంలోని ఇంద్రకరణ్ ఎస్ఐగా పనిచేసిన మహేశ్వర్ రెడ్డి జిల్లాలోని గుమ్మడిదలకు బదిలీపై వెళ్లారు. కాగా ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌కు ఎవరినీ నియమించలేదు.

పిల్లర్ల దశలోనే రెండేళ్లు..

మార్కెట్‌కు ఇంకెన్నాళ్లు?

- అర్ధంతరంగా నిలిచిన యార్డు నిర్మాణ పనులు
- దృష్టి సారించని అధికారులు
- ఇబ్బందుల్లో ప్రజలు



పిల్లర్ల దశలో ఉన్న మార్కెట్ యార్డు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీలో వ్యాపార సముదాయాలు మొత్తం ఒకేచోట ఉండేందుకు రెండేళ్ల క్రితం మార్కెట్ యార్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కానీ.. అంతలోనే పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఫలితంగా సరిపడా వస్తువులు మార్కెట్‌లో అందుబాటులో లేకపోవటంతో మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ షాపులను ఏర్పాటు చేస్తుండటంతో ఇబ్బందులు తప్పడంలేదు.

జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో 22వార్డులు ఉండగా సుమారు 60వేల వరకు జనాభా ఉంటుంది. రెండేళ్ల క్రితం పటాన్‌చెరుకు వచ్చిన మాజీ సీఎం కేసీఆర్ మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.25కోట్ల నిధులను కేటాయించగా మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.6కోట్లతో సమీకృత మార్కెట్ యార్డును నిర్మించేందుకు కూడా నిధులు కేటాయించడంతో అప్పటి ప్రజాప్రతినిధులు అట్టహాసంగా పనులు ప్రారంభించారు. కానీ.. గత ప్రభుత్వం నిధులను మంజూరు చేయకపోవడంతో మార్కెట్ యార్డు పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి.

ట్రాఫిక్‌కు అంతరాయం..

పనులు నిలిచిపోయి రెండేళ్లవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో పనులను నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. అధిక జనాభా ఉన్న మున్సిపల్ పరిధిలో మార్కెట్ యార్డు నిర్మిస్తే కూరగాయలు, మాసం, తదితర వస్తువులు ఒకేచోట లభిస్తాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారి రోడ్లపై చిరు వ్యాపారస్తులు షాపులను ఏర్పాటు చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రభుత్వం స్పందించి మార్కెట్ యార్డు నిర్మాణ పనులు పూర్తి చేయించేవిధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులతో చర్చించాం



గత ప్రభుత్వం కేటాయించిన నిధులను మంజూరు చేయకపోవడంతోనే సంబంధిత కాంట్రాక్టర్ పనులను నిలిపివేశాడు. ఈ విషయమై ఇటీవల ఉన్నతాధికారులతో చర్చించాం. త్వరలోనే మార్కెట్ యార్డు పనులు ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తాం.

– సంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్, బొల్లారం

స్కాలర్‌షిప్‌లకు ఎంపిక

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తమ కళాశాలలో చదివే 71 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఇచ్చే స్కాలర్‌షిప్‌లకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని వెలిమెల ప్రభుత్వ మోడల్ పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏటా మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి వారికి స్కాలర్షిప్స్ అందిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది 71 మందిని ఎంపిక చేశారన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామంలోని సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు మాదారం గ్రామ ప్రత్యేకాధికారి మల్లేశం తెలిపారు. జిన్నారం మండల పరిధిలోని మాదారంలో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.15లక్షల నిధులు విడుదల కావటంతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కేతకీ ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం తొలగిస్తున్న జేసీబీ

పారిశుద్ధ్య పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన కేతకీ సంగమేశ్వర ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన పారిశుధ్యం.. అస్తవ్యస్తం కథనానికి స్పందించిన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో చెత్త తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. దీంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల, గ్రామ ప్రత్యేకాధికారి, జహీరాబాద్ ఏడీఏ భిక్షపతి, ఎంపీడీఓ సుజాత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏపీఎం బాలకృష్ణ పనులను పర్యవేక్షించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగస్వాములు కావాలి
- డీఆర్‌డీఓ సూర్యారావు



కోహీర్: మాట్లాడుతున్న డీఆర్‌డీఓ సూర్యారావు

కోహీర్(జహీరాబాద్): పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఓ సూర్యారావు అన్నారు. –పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ పారిశుధ్య వారోత్సవాల్లో పాల్గొని సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో కార్యనిర్వాహణ అధికారి లక్ష్మణాచారి, ఏపీఎం సమ్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ డివిజన్‌లో...

నారాయణఖేడ్: పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఖేడ్ డివిజన్‌లోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణపై గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు గ్రామస్తులతో కలిసి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారంపై చర్చించారు. నిజాంపేట్‌లో ప్రత్యేక అధికారి గణేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ జగదీశ్వరాచారి, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాంచందర్‌రావు పాల్గొన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లో..

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లో పారిశుధ్య వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు నర్సింహారావు, వెంకటేశ్వరరావు, బాలశంకర్, ఉమశంకర్, సుజాత, శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్యం లోపించకుండా చూడాలి

కంది(సంగారెడ్డి): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీఓ మహేందర్‌రెడ్డి అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఇంద్రకరణ్‌లో బుధవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వాణి, ఎంపీటీసీ చంద్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ, జిన్నారం ప్రత్యేకాధికారి రాములు అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా జిన్నారం మండల కేంద్రంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మికాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఎంపీపీ ప్రియాంకరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రియాంకరెడ్డి

జహీరాబ్ టౌన్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ ప్రియాంకరెడ్డి అన్నారు. మొగుడంపల్లి మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల నియమించిందన్నారు. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. వేసవి కాలం ప్రారంభం అవుతున్నందునా నీటిఎద్దడి తలెత్తే అవసకాశం ఉందన్నారు. మండలంలో గిరిజన తండాలు అధికంగా ఉన్నాయని, ఆయా తండాల్లో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పలు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం పైపులు లీకేజీతో తాగునీరు వృథా అవుతోందన్నారు. దీంతో వెంటనే లీకేజీలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని, పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయన్నారు. వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీపీ హామీనిచ్చారు. సమావేశంలో ఎంపీడీఓ మహేష్, ప్రత్యేక అధికారి మోహన్ మురళి, తహసీల్దార్ హసీనాబేగం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి

సదాశివపేట(సంగారెడ్డి): పత్తి రైతులందరు దళారులను నమ్మి మోసపోకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్ అన్నారు. బుధవారం పట్టణంలోని మంజీర రైతు సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమాఖ్య నాయకులు వెంకట్‌రావు, రవీందర్, జలీల్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కల్హేర్(నారాయణఖేడ్): జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను బుధవారం కల్హేర్, సిర్గాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

రమాబాయి అంబేడ్కర్‌కు నివాళి



రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి దివంగత రమాబాయి అంబేడ్కర్ జయంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, అంబేడ్కర్ యువజన సంఘం ఖేడ్ డివిజన్ అధ్యక్షుడు కాన్షీరాం, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు మోషప్ప, రాహుల్, దేవదానం, రమేష్, నంగప్ప పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి జయంతి

సంగారెడ్డి: రమాబాయి అంబేడ్కర్ జయంతిని స్థానిక ఐబీలో బీసీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్యయాదవ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చడానికి ఆమె చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, అల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పంబలా దుర్గాప్రసాద్, దళిత సీనియర్ నాయకుడు నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మల్లేష్ యాదవ్, బస్వరాజ్, మోహన్‌రాజు, పురుషోత్తం, విద్యార్థి సంఘ నాయకుడు అఖిల్, అంజద్, రాములు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఆయా సంఘాల నాయకులు

ఘనంగా యువతరంగ్ ఉత్సవ్



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జహీరాబాద్ టౌన్: ఆచార్య డిగ్రీ కళాశాల నిర్వాహకులు తొలిసారి యువతరంగ్ ఉత్సవ్ 2024 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు దాండియా, డ్యాన్స్ తదితర ఆటపాటలతో అదరగొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ భారతీయ ఫిమేల్ గజల్ సింగర్ డాక్టర్ స్వరూపరాణి హాజరయ్యారు.

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మరో ముఖ్య అతిథి శిరీష(బరెలక్క) మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుందని, దాన్ని వెలికితీసి సమాజానికి తోడ్పాటు అందించడానికి కృషి చేయాలన్నారు. యువత నిరాశకు లోను కావద్దని సూచించారు. పట్టణ ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండుల కలలను నిజం చేయాలన్నారు. పుడమి జాతీయ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, కరెస్పాండెంట్ మాధవి, డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ షెట్కర్ అధ్యాపకులు నందుగౌడ్, నవీన, వెంకటేశం, రాంప్రసాద్, నర్సింహులు, నిఖిత, రమేష్, దత్తు, శ్వేత, లావణ్య, ఐరిషత్, విజయలక్ష్మి, వైష్ణవి పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

రాయికోడ్, వట్‌పల్లి(అందోల్): పురటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో 108 వాహనంలో ప్రసవించింది. వైద్య సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... వట్‌పల్లి మండలం మంచియాలతండాకు చెందిన జ్యోతికి మంగళవారం అర్ధరాత్రి దాటాక పురటినొప్పులు రావడంతో ఆమె కుటుంబ సభ్యులు అత్యవసర వైద్య సేవల కోసం 108కు ఫోన్ చేశారు. దీంతో రాయికోడ్ వైద్య సిబ్బంది వాహనంతో అక్కడికి చేరుకుని జ్యోతిని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురటినొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటీ అరుణ్‌కుమార్ జ్యోతి కుటుంబ సభ్యుల సహకారంతో అవసరమైన వైద్యసేవలు అందించగా వాహనంలోనే జ్యోతి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని అరుణ్‌కుమార్ తెలిపారు. జ్యోతి కుటుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ శ్రీనివాస్‌నగర్ కాలనీలో బస్తీ దర్శన్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో బుధవారం కార్పొరేటర్ పుష్ప ఆధ్వర్యంలో బస్తీ దర్శన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 4, 7 బ్లాకులలో ఆమె పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట నాయకులు అలీబాబా, హబీబ్, అబ్దుల్ గఫార్ తదితరులు ఉన్నారు.

◆ సదాశివపేట సీఐగా బాలస్వామి

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట సీఐగా బాలస్వామి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ సీఐగా పనిచేస్తున్న నవీన్‌కుమార్ ఐజీపీ మల్టిజోన్–2గారికి రిపోర్టు చేయాలని మంగళవారం ఆదేశించారు. వికారాబాద్ సీసీఎస్–2లో విధులు నిర్వహిస్తున్న బాలస్వామి సదాశివపేట సీఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

◆ స్టడీ మెటీరియల్ అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేసిన స్టడీమెటీరియల్‌ను బుధవారం ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

◆ కరపత్రాల పంపిణీ

జిన్నారం(పటాన్‌చెరు): ఈ నెల 16న సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. సీఐటీయూ నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ మట్కా నిర్వాహకుడి అరెస్టు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మట్కా నిర్వాహకుడు మాణిక్యప్పను మంగళవారం రాత్రి జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేసి అతని వద్ద రూ.12,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మాణిక్యప్పపై కేసు నమోదు చేశారు.

◆ భక్తుల సౌకర్యార్థం బోరుమోటారు



హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని షేర్‌ఖాన్ పల్లి శివారులోని పలుగు మీది నల్లపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నీటి కోసం వేయించిన బోరును బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ సుదర్శన్‌గౌడ్ ప్రారంభించారు. ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఈవో శశిధర్, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

◆ పరామర్శ

పటాన్‌చెరు టౌన్: జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ సమీపంలో చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు ఘటనలో గాయాలైన ప్రయాణికులకు అండగా ఉంటామని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో గాయపడిన ప్రయాణికులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రవీందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు కృష్ణ ఉన్నారు.

◆ వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

నారాయణఖేడ్: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంపొందించుకోవాలని నారాయణఖేడ్ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అన్నారు. కళాశాల ఆవరణలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలపై కార్యక్రమ నిర్వాహకులు అజిత్, రోమిలా అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ నారాయణ, హరి పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలం బోరంచ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ చాకలి మారుతి(48)గుండెపోటుతో మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రాములు మాట్లాడుతూ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్ రాములుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. బతకడానికి ఎలాంటి జీవనాధారం లేదన్నారు. దీంతో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు స్పందించి మృతుడి కుటుంబాన్ని ఆదేవిధంగా ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.